PHYTO CHEM (INDIA) LIMITED
CIN : L24110TG1989PLC009500
Corporate Office : 8-3-229/23, First Floor, Thaherville, Yousufguda Checkpost, Hyderabad-500 045, Telangana.
Tel : 040 - 23557712, 23557713, Fax : 91-40-23557714.
Email : info@phytochemindia.com

PCIL/ BSE/0093/2023-24 Date: 14-07-2023

To
M/s BSE Limited,
Floor 25, PJ Towers,
Dalal Street,
Mumbai – 400001,
Tel: 022-22721234/ 33.

Scrip Code: BSE: 524808

Dear Sir(s),

Sub: Notice of the 34th Annual General Meeting - News Paper Publication - Regarding.
Ref : BSE Script Code – 524808.

* * *

Pursuant to Regulation 47 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, please find herewith copies of notice(s) as published in Newspapers in Business Standard and Andhra Prabha on 14-07-2023 for intimation of Annual General Meeting, e-voting, Closure of Register of members and share transfer books of the Company, for the purpose of the 34th Annual General Meeting scheduled to be held on Monday the 07th day of August 2023.

This is for your information and record.

Thanking you,

Yours faithfully,

For Phyto Chem (India) Limited

(Y.Nayudamma)
Managing Director
DIN: 00377721

PHYTO CHEM (INDIA) LIMITED ★ HYD ★

Encl: as above.

హైకోర్టు తాత్కాలిక సీజేగా జస్టిస్ నవీన్‌రావు

- ఒక్కరోజే బాధ్యతలు... నేడు పదవీ విరమణ
- తదుపరి తాత్కాలిక సీజేగా అభినందకుమార్ షావిలీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ పి. నవీన్ రావు నియమితులయ్యారు. ఆయన శుక్రవారం ఒక్కరోజే తాత్కాలిక సీజేగా బాధ్యతలు నిర్వహిస్తారు. అదేరోజు పదవీ విరమణ చేయనున్న సందర్భంగా ఆయన తదుపరి సీనియర్ మోస్ట్ జడ్జిగా ఉన్న అభినందకుమార్ షావిలీ తాత్కాలిక సీజేగా బాధ్యతలు చేపడతారు. ఈ మేరకు కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది.

జస్టిస్ లలిత కర్నాటకకు బదలీ

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.లలిత కర్నాటక హైకోర్టు జడ్జిగా బదలీ అయ్యారు. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజియం సిఫార్సు చేసింది.

చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌కు హైకోర్టు ఫుల్‌కోర్టు ఘనంగా వీడ్కోలు

హైదరాబాద్ , ఆంధ్రప్రభ : సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌కు గురువారం హైకోర్టులో ఘనంగా వీడ్కోలు పలికారు. ఉజ్జల్ భూయాన్ దంపతులను పూల మాలలు, పూలబొకేలు, శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం ఒక పండుగ వాతావరం మాదిరిగా జరిగింది. ఒకటో నంబర్ కోర్టులో ఫుల్ కోర్టు ఘనంగా వీడ్కోలు పలికింది. హైకోర్టు సీనియర్ మోస్ట్ న్యాయమూర్తి జస్టిస్ పోనుగోటి నవీన్ రావు , సీనియర్ న్యాయమూర్తులు జస్టిస్ అభినంద్ కుమార్ షావిలీ, టి వినోద్‌కుమార్, కె లక్ష్మణ్, విజయసేన్ రెడ్డి, కన్నెగంటి లలితతో పాటు న్యాయమూర్తులు, రిజిస్ట్రార్ జనరల్ రిజిస్ట్రార్లు, అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్, తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ ఎం నర్సింహారెడ్డి, హైకోర్టు బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు, అసోసియేషన్ నాయకులు సి కళ్యాణ్‌రావు, శారదా కటకం, పెద్ద సంఖ్యలో న్యాయవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ ఉజ్జల్ భూయాన్ మాట్లాడుతూ, న్యాయమూర్తులుగా పేద ప్రజల కన్నీరు తుడిచే తీర్పులు వెలువరించాలని హితవు చెప్పారు. ప్రజలకు అన్యాయం జరిగినప్పుడు న్యాయం కోసం చివరి అస్త్రంగా కోర్టులను ఆశ్రయిస్తారని గుర్తు చేశారు.

44వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

- ఎంపీ ఆర్. కృష్ణయ్య

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ప్రభుత్వ పాఠశాలలో టీచర్లు లేక విద్యా ప్రమాణాలు దెబ్బ తింటున్నాయని, ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో లక్డికాపుల్‌లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. నిరుద్యోగులకు మద్దతుగా రోడ్డుపై బైఠాయించి ఆయన ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిమాన్షును చూసి తాత కేసీఆర్, తండ్రి కేటీఆర్ నేర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సీఎం మనవడు హిమాన్షు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. కనీసం అతన్ని చూసైనా కేసీఆర్, కేటీఆర్‌లు

నేర్చుకోవాలన్నారు. రాష్ట్రంలో అలాంటి దుస్థితి చాలా పాఠశాలల్లో ఉన్నదని వాటన్నింటిని బాగు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాఠశాలల్లో పిల్లలకు సైన్స్, మ్యాథ్స్, ఇంగ్లీష్ వివిధ సబ్జెక్టులు చెప్పే ఉపాధ్యాయుల్లేక పాఠశాలలు నిర్వీర్యమవుతున్నాయన్నారు. టెట్ నోటిఫికేషన్ జారీ చేసి ఆ పరీక్షను 45 రోజులలో పూర్తి చేసి, వెంటనే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయడానికి డీఎస్సీ నోటిఫికేషన్ జారీచేయాలని, లేని పక్షంలో ఎమ్మెల్యేలను, మంత్రులను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. డీఎస్సీ నోటిఫికేషన్‌ను గత 7 సంవత్సరాల నుండి భర్తీ చేయడంలేదని తెలిపారు. నిరుపేద పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లను నియమించకుండా వీరి అభివృద్ధికి అడ్డు తగులుతున్నారని ప్రభుత్వంపై ఆరోపించారు. ఒకవైపు ప్రభుత్వం పర్మినెంట్ టీచర్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యార్థుల విద్యా ప్రమాణాలు దెబ్బ తింటున్నాయని మండిపడ్డారు. పర్మినెంట్ టీచర్లను నియమించకుండా పార్ట్ టైం టీచర్లు, గెస్ట్ టీచర్లు, అవర్లీబేస్డ్ టీచర్లు, విద్యా వాలంటరీలు, కాంట్రాక్టులు టీచర్లు అంటూ రకరకాల పేర్లతో సంవత్సరాల తరబడి తాత్కాలిక టీచర్లను నియమించి విద్యా వ్యవస్థను పాడు చేశారని ధ్వజమెత్తారు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే భావి భారత పౌరులకు నాణ్యమైన విద్యను అందించకపోతే దేశం ఏలా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జాక్ చైర్మన్ నీల వెంకటేష్, బీసీ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణతదితరులు పాల్గొన్నారు.

బీసీలకు రూ. లక్ష సాయం

నియోజకవర్గానికి 300 మంది

- ప్రతి నెలా 15 వరకు లబ్ధిదారుల ఎంపిక
- వేగంగా 5.28 లక్షల దరఖాస్తులు పరిశీలన
- జిల్లా కలెక్టర్లతో మంత్రి గంగుల సమీక్ష

హైదరాబాద్, ఆంధ్రప్రభ: వెనుకబడిన వర్గాల కులవృత్తులను కాపాడి వారిని ఆర్థికం గా మరింత బలోపేతం చేసే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన బిసి కులవృత్తుల లక్ష ఆర్థిక సహాయం పథకం ఈనెల లబ్దీదారులకు అందించేందుకు సర్వం సిద్ధం చేశామని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. నిరంతర ప్రక్రియగా బిసిలకు ఆర్థిక సాయం కొనసాగిస్తా మని తెలిపారు. రూ.లక్ష ఆర్థిక సాయం అందజెతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో కరీంనగర్ కలెక్టరేట్ నుండి విడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ నెల 15న క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిన దాదాపు 300 మంది లబ్దీదారులతో ప్రతీ నియోజకవర్గంలోనూ పథకం గ్రౌండింగ్ కొనసాగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యేల చేతుల మీదుగా అందజేసే ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, అధికార యంత్రాంగం పాల్గొంటారని పేర్కొన్నారు. బిసి కులవృత్తుల సర్వతో ముఖాబివృద్దికి కృషి చేస్తూ జిల్లా స్థాయి యంత్రాం గాన్ని పూర్తి స్థాయిలో సద్వినియాగం చేసుకొని అర్హులైన లబ్దీదారులను గుర్తించాలని కలెక్టర్లకు ఆయన ఆదేశాలు జారీచేశారు. 5,28,000 దరఖా స్తులు వచ్చాయని, వాటి పరిశీలన జిల్లా యంత్రాం గంతో వేగంగా కొనసాగుతుందని మంత్రి తెలిపారు.

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న కులవృత్తిదారులను మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వారికి లక్ష రూపాయల తోడ్పాటును అందిస్తుందన్నారు. తిరిగి చెల్లించవలసిన అవసరం లేకుండా వారి వృత్తికి సంబంధించి పనిముట్లు, ముడి పదార్థాలు వంటివి తీసుకునేందుకు ఈ ఆర్థిక సాయం ఉపయోగపడుతుందన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో బాగంగా ఈ గొప్ప పథకాన్ని సీఎం కేసీఆర్ చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించుకున్నామని, ప్రతీనెల 15వ తేదీ వరకూ లబ్దీదారులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతుందని, తదనంతరం 15వ తేదీ నుండి స్థానిక ఎమ్మెల్యేల చేతులమీదుగా అందజేసే ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు.

దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం తెలంగాణలా కృషి చేయలేదని, సంక్షేమ గురుకులాల ద్వారా నాణ్యమైన విద్య, చేతివృత్తుదారులకు ఆర్థిక తోడ్పాటు, ప్రభుత్వం అమలు చేసే కళ్యాణలక్ష్మీ తదితర ప్రతీ సంక్షేమ కార్యక్రమంలో గణనీయ వాటాను బిసిలకు కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, అన్ని జిల్లాల కలెక్టర్లు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్ జంట పేలుళ్ల కేసు

నలుగురికి పదేళ్ల జైలు

- ఢిల్లీలోని ఎన్ఐఏ కోర్టు తీర్పు
- దోషులంతా ఇండియన్ ముజాహిదీన్ ఉగ్రవాదులుగా గుర్తింపు

హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో: హైదరాబాద్ నగరంలో తీవ్ర సంచలనం సృష్టించిన గోకుల్ చాట్, లుంబినీ పార్క్ జంట పేలుళ్ల కేసులో నిందితులకు పదేళ్ళ కఠిన కారాగార శిక్ష ఖరారైంది. ఇండియన్ ముజాహిద్దీన్‌కు చెందిన నలుగురు ఉగ్రవాదులకు ఢిల్లీలోని ఎన్ఐఏ కోర్టు శిక్ష విధించింది. హైదరాబాద్ నగరానికి చెందిన ఒబేదుర్ రహ్మాన్‌తో పాటు, ధనీష్ అన్సారీ, అఫ్తాబ్ అలాం, ఇమ్రాన్ ఖాన్‌లకు శిక్ష విధిస్తున్నట్లు కోర్టు తీర్పు వెల్లడించింది. వారణాసి, ముంబై, ఫైజాబాద్, లక్నో, హైదరాబాద్‌లో జంట పేలుళ్లు, జైపూర్, ఢిల్లీ, బెంగుళూరు, చెన్నై సీరియల్ బ్లాస్ట్‌లలో కూడా ఈ నిందితుల ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. వీరంతా హైదరాబాద్, ఢిల్లీ పేలుళ్లకు ఉగ్రవాదులు రెక్కీ నిర్వహించినట్లు ఎన్ఐఏ దర్యాప్తులో వెల్లడైంది.

పదిహేనేళ్ళ క్రితం ఉలిక్కి పడ్డ హైదరాబాద్..

2007 ఆగస్టు 25వ తేదీన కోఠిలోని గోకుల్ చాట్‌తోపాటు లుంబినీ పార్క్‌లోనూ ముష్కర ముఠా బాంబు దాడులు జరిపింది. ఈ పైశాచిక నరమేథంలో 42 మంది ప్రాణాలు కోల్పోయారు. లుంబినీ పార్కులో జరిగిన పేలుడులో 9 మంది మరణించగా.. గోకుల్ చాట్ దుకాణం వద్ద జరిగిన పేలుడులో 33 మంది మరణించారు. ఎంతో మంది తీవ్ర గాయపడ్డారు. వారిలో కొంతమంది అంగవైకల్యం బారిన పడి నేటికీ జీవన్మరణ సమస్యను ఎదుర్కొంటున్నారు.

ఇక 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్ నగర్‌లో జంట పేలుళ్లు జరిగాయి. నిత్యం రద్దీగా ఉండే ఆనంద్ టిఫిన్ సెంటర్‌తో పాటు ఓ బస్‌స్టాండ్‌లో కూడా పేలుళ్లు జరిగాయి. ఈ ఘటనలో 17 మంది మృతి చెందారు. వందలాది మంది క్షతగాత్రులయ్యారు. ఇండియన్ ముజాహిద్దీన్ ఉగ్రవాద సంస్థ ఈ దాడులకు పాల్పడగా.. ఈ కేసులో ఐదుగురు నిందితులను అప్పట్లో ఎన్ఐఏ అరెస్ట్ చేసింది.

మనిషి పుట్టుకకే కళంకం...

కల్వకుంట్ల కుటుంబం

- అక్రమ క్వారీలతో రూ.వందల కోట్లు స్వాహా
- భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రమైన వ్యాఖ్యలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో : ఏ ఒక్క అవకాశాన్నీ వదలకుండా రాష్ట్రాన్ని అందికకాడికి దోచుకుతింటున్న కల్వకుంట్ల కుటుంబం మనిషి పుట్టుకకే కళంకం తెస్తోందనీ భారతీయ జనతా పార్టీ నాయకుడు, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బాల్కొండలో జరిగిన దాడికి మంత్రి ప్రశాంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అక్కడ అక్రమ క్వారీని నిర్వహిస్తున్నారని, వందల కోట్ల రూపాయల స్కామ్ జరుగుతోందని ఆరోపించారు. అందులో ప్రధాన భాగస్వామి నంగనాచి మంత్రి ప్రశాంత్ రెడ్డి అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ అంశంపై గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో అర్వింద్ మీడియాతో మాట్లాడారు.

మంత్రి ప్రశాంత్‌రెడ్డి తన నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం నిధులతో పనులు చేసి, వాటిని కేంద్ర నిధులతో నిర్మించినట్లు రిపోర్టులు పంపాడని ధర్మపురి అర్వింద్ ఆరోపించారు. కేంద్రం ఇచ్చిన రూ.5,500 కోట్ల నిధులు ఎక్కడ పోయాయో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. యూస్‌లెస్ ఫెలో హరీష్ రావు.. జిల్లాలో కడుతున్న ప్రతి మెడికల్ కాలేజ్ సెంట్రల్ అసిస్టెంట్ నిధులతోనే కడుతున్న విషయాన్ని ఒప్పుకోవడం లేదన్నారు. మా డబ్బులతోనే కడుతున్నామని హరీష్‌రావు సిగ్గు లేకుండా చెబుతున్నాడని, ఆ నిధులు మీ మామ ఇస్తున్నాడా..? అని ప్రశ్నించారు.

రేవంత్ వ్యాఖ్యల వెనక కేసీఆర్ హస్తం

విద్యుత్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యల వెనుక సీఎం కేసీఆర్ ఉన్నారంటూ ఎంపీ అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉచిత విద్యుత్‌పై కోమటరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలు తప్పా?.. రేవంత్ రెడ్డి మాటలు కరెక్టా? చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత.. రేవంత్ రెడ్డి బిజినెస్ పార్టనర్స్ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మూడు గంటలు కరెంట్ చాలని రేవంత్ రెడ్డికి ఏ రైతు చెప్పారని ప్రశ్నించారు. కేసీఆర్ ఆడిస్తే.. రేవంత్ రెడ్డి ఆడుతున్నారని విరుచుకుపడ్డారు. రాజకీయంగా రేవంత్ రెడ్డిని పెంచాలో.. తగ్గించాలో.. అంతా కేసీఆర్ చెప్పినట్లు నడుస్తోందని ధ్వజమెత్తారు. కర్ణాటక ఎన్నికల తర్వాత రేవంత్‌రెడ్డికి సీఎం కేసీఆర్ డబ్బులు పంపుతున్నారంటూ ఆరోపించారు.

ఖమ్మం జిల్లాలో

రేవంత్ దిష్టిబొమ్మల దగ్ధం

- రెండవ రోజు కొనసాగిన బీఆర్ఎస్ పార్టీ నిరసనలు

ఖమ్మం ఉమ్మడి బ్యూరో, ప్రభన్యూస్: ఉచిత విద్యుత్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వాఖ్యలను నిరసిస్తూ రెండవ రోజు ఖమ్మం ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల నిరసనలు కొనసాగాయి. ఖమ్మం నగరంతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో, ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలు, మండలాల్లో నిరసనలు, దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలోని ఇల్లందు క్రాస్ రోడ్డులో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ ఊరేగించి దహనం చేసి వాఖ్యలను తీవ్రంగా ఖండిం చారు. ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఆర్జేసీ కృష్ణ, బిరెడ్డి నాగచంద్రారెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే చిమ్మచీకటి అనే విషయాన్ని మరోసారి రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలకు గుర్తుచేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో రైతు సంక్షేమ పాలన అందించే దిశగా రైతుబంధు, విత్తనాలు, ఎరువులు, ఉచిత విద్యుత్ మరెన్నో సదు పాయాలతో రైతులను ప్రోత్సహిస్తూ యావత్ దేశంలోనే అత్యధిక వరి పంట సాగును సృష్టించి రైతు ప్రోత్సాహం కొనసాగి స్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు.

కాంగ్రెస్‌కు పట్టిన శని రేవంత్

- రైతుల జోలికొస్తే ఖబర్దార్
- బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్

హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో : టీ పీ సీ సీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌కు పట్టిన శని అంటూ బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ ఇంచార్జి దాసోజు శ్రవణ్ వ్యాఖ్యానించారు. రాజకీయాల కోసం రైతుల జోలికొస్తే ఖబద్దార్ అంటూ హెచ్చరించారు. గత రెండు రోజులుగా ప్రజలు, రైతులు రాష్ట్ర వ్యాప్తంగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలు తగలపెడుతున్నా ఇంకా బుద్ధిలేక, సీఎం కేసీఆర్‌పై విమర్శలు చేస్తున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని రేవంత్ సమర్ధించుకునే ప్రయత్నం చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో 24 గంటలు కరెంట్ ఇస్తున్నారా అని శ్రవణ్ ప్రశ్నించారు. సిగ్గుంటే కర్ణాటకలో 24 గంటలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. తెలంగాణలో 24 గంటలు కరెంట్ ఇవ్వడం లేదంటున్న రేవంత్‌రెడ్డి ట్రాన్స్ ఫార్మర్‌లో వేలు పెట్టి చూడాలని సూచించారు. రైతులు బాగుపడుతుంటే, రేవంత్ కండ్లలో నిప్పులు పోసుకుంటున్నాడంటూ శ్రవణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీట్లు ఎక్కువ... వెబ్ ఆప్షన్లు తక్కువ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఇంజనీరింగ్‌లో సీట్లు ఎక్కువ వచ్చిన వెబ్ ఆప్షన్లు తక్కువగా ఉన్నాయి. ఎంసెట్ కౌన్సెలింగ్ కోసం బుధవారం వరకు 75,172 మంది అభ్యర్థులు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకున్నారు. అయితే రాష్ట్రం లో ఇంజనీరింగ్ సీట్లు దాదాపు లక్షకు పైగా ఉన్నాయి. వీటిలో 76,359 సీట్లు కన్వీనర్ కోటాలో భర్తీ చేయనుండగా మిగిలిన సీట్లు మేనేజ్‌మెంట్ కోటాలో భర్తీ చేస్తారు. అయితే కౌన్సెలింగ్ కోసం వెబ్ ఆప్షన్లు ఇచ్చుకున్న అభ్యర్థుల కంటే కూడా సీట్లే ఎక్కువ ఉన్నాయి. ఈనెల 16న మొదటి విడత సీట్ల కేటాయిం చనున్నారు.

కఠిన చర్యలు తప్పవు....

కొన్ని ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లను చేపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ తెలిపారు. అడ్మిషన్ల విషయంలో ఇష్టానుసారంగా వ్యవరించే కాలేజీ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. నిబంధనలకు అనుగుణంగా అడ్మిషన్ల ప్రక్రియను చేపట్టాలని ఈమేరకు గురువారం ఆదేశాలు జారీ చేారు.

వ్యవసాయానికి ఉపయోగపడేలా డ్రోన్ తయారీ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: భారతదేశంలో ప్రముఖ డ్రోన్ తయారీ, టెక్నాలజీ ప్రొవైడర్ డ్రోగో డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మానవరహిత వైమానిక వాహనం (యుఏవి) క్రిషి 2.0ను ఆవిష్కరించిందని డ్రోగో డ్రోన్స్ సంస్థ సిఈఓ యశ్వంత్ బొంతు తెలిపారు. క్రిషి 2.0 డ్రోన్ 10 కిలోల పేలోడ్ సామర్థంతో రూపొందించబడిందన్నారు. ఈ డ్రోన్ రోజుకు 30 ఎకరాల్లో క్రిమిసంహారక పురుగు మందులను పిచికారీ చేస్తుందని ఆయన గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. డ్రోన్ ద్వారా నెలలో 750 నుండి 900 ఎకరాల్లో రైతులు తమ పంటలను కాపాడుకునేలా అవసరమైన మందులను పిచికారీ చేసే అవకాశం ఉందన్నారు. డ్రోగో డ్రోన్స్ సంస్థ ఇటీవల కాలంలో సర్వేయింగ్, మ్యాపింగ్‌లలో అందిస్తున్న సేవలను రైతాంగానికి ఉపయోగపడే డ్రోన్ల తయారీవైపు మళ్లించిందని పేర్కొన్నారు. ఈ డ్రోన్ల తయారీకి అవసరమైన సర్టిఫికెట్‌ను కేంద్రం తాజాగా డ్రోగో డ్రోన్స్‌కు అందచేసిందని తెలిపారు. ఈ డ్రోన్లను హైదరాబాద్‌తో పాటు, ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా తాడేపల్లిలో ఏర్పాటు చేసిన కేంద్రంలో తయారు చేయనున్నట్లు ఆయన వెల్లడిం చారు.

అనుబంధం-4-ఎ

(నిబంధన 8(6)కి ప్రతిబంధం చూడండి)

స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) మరియు 9 (1)కి ప్రతిబంధంతో కలిపి చదవవలసిన ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 అమలు కింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా ప్రజానీకానికి సాధారణంగామరియు రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ప్రత్యేకంగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కి తనఖాపెట్టిన/చార్జ్‌చేసిన, **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్(CIN: L65922DL2005PLC136029)** (''**సెక్యూర్డ్ క్రెడిటార్**''), సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి **నిర్మాణాత్మకంగా స్వాధీనం** చేసుకున్న ఈ కిందవివరించినస్థిరాస్తిని, **వేణు ఆకుల మరియు ప్రతిమ ఆకుల** నుంచి సెక్యూర్డ్ క్రెడిటార్‌కి బకాయివున్న ఉన్న లీగల్ ఖర్చులు మరియు ఇతర చార్జీలతో పాటు **08.07.2023** నుంచి రుణ ఒప్పంద నిబంధనలతో ప్రకారం వర్తించే భవిష్యత్తు వడ్డీతో కలిపి అసలు, బకాయిలను (ప్రాప్తించిన ఆలస్య చార్జీలతో సహా) మరియు **07.07.2023** వరకు అయిన వడ్డీని రుణ ఖాతా నం. **HHLHYM00438334**కింద బాకీవున్న రూ. **79,04,728/-** (డెబ్బై తొమ్మిది లక్షల నాలుగు వేల ఏడు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) మొత్తాన్ని రికవరి చేసేందుకు **''ఎక్కడ ఉన్నది అక్కడ'', ''ఏది ఉంటె అది''** మరియు **''అక్కడ ఉన్నదేదైనా''** ప్రాతిపదికన **31.07.2023**న (మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య) విక్రయించబడును.

సదరు స్థిరాస్తి వేలానికిరిజర్వు ధర రూ. **75,00,000/-** (డెబ్బై అయిదు లక్షల రూపాయలు మాత్రమే) మరియు ధరావతు సొమ్ము (ఇఎండి) రూ. **7,50,000/-** (ఏడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) అంటే రిజర్వు ధరలో 10%కి సమానం.

స్థిరాస్తి/స్థిరాస్తుల వివరాలు

కొంపల్లి గ్రామం, దుండిగల్-గండిమైసమ్మ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్-500014, తెలంగాణలో సర్వే నం. 212, 218, 219 (పార్ట్), రాయల్ ఆదిత్య పార్క్, ఫేజ్-2లో 143.89 చదరపు గజాల విస్తీర్ణంలో 948 చదరపు అడుగుల గ్రౌండ్ ఫ్లోర్, 948 చదరపు అడుగుల 1వ అంతస్తు మరియు 660 చదరపు అడుగులు గల 2వ అంతస్తుతో కలువుకొని మొత్తం ప్లింత్ ఏరియా 2556 చదరపు అడుగులతో ప్లాట్ నం. 118 (పార్ట్) మరియు 119 (పార్ట్)లో గల ఇంటి నం. 4 మరియు దీనికి హద్దులు ఇలా ఉన్నాయి-

ఉత్తరం :	ఇంటి నం. 3	దక్షిణం :	ఇంటి నం. 5
తూర్పు :	15 అడుగుల రోడ్డు	పశ్చిమం :	ఇంటి నం. 9

విక్రయం యొక్కసవివరమైన నియమ నిబంధనలకొరకు, దయచేసిసెక్యూర్డ్ క్రెడిటార్‌యొక్కవెబ్‌సైట్ www.indiabullshomeloans.comలో ఇవ్వబడిన లింకును చూడండి.
బిడ్డింగ్ కొరకు www.auctionfocus.in కి లాగ్ ఆన్ అవ్వండి.

తేదీ: 10.07.2023
స్థలం: హైదరాబాద్
ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున, అధీకృత అధికారి

అనుబంధం-4-ఎ

(నిబంధన 8(6)కి ప్రతిబంధం చూడండి)

స్థిరాస్తి విక్రయం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) మరియు 9 (1)కి ప్రతిబంధంతో కలిపి చదవవలసిన ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 అమలు కింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా ప్రజానీకానికి సాధారణంగామరియు రుణగ్రహీత(ల)కు మరియు గ్యారంటార్(ల)కు ప్రత్యేకంగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కి తనఖాపెట్టిన/చార్జ్‌చేసిన, **ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్(CIN: L65922DL2005PLC136029)** (''**సెక్యూర్డ్ క్రెడిటార్**''), సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి **నిర్మాణాత్మకంగా స్వాధీనం** చేసుకున్న ఈ కిందవివరించినస్థిరాస్తిని, **వేణు ఆకుల మరియు ప్రతిమ ఆకుల** నుంచి సెక్యూర్డ్ క్రెడిటార్‌కి బకాయివున్న ఉన్న లీగల్ ఖర్చులు మరియు ఇతర చార్జీలతో పాటు **08.07.2023** నుంచి రుణ ఒప్పంద నిబంధనలతో ప్రకారం వర్తించే భవిష్యత్తు వడ్డీతో కలిపి అసలు, బకాయిలను (ప్రాప్తించిన ఆలస్య చార్జీలతో సహా) మరియు **07.07.2023** వరకు అయిన వడ్డీని రుణ ఖాతా నం. **HHLHYM00437996**కింద బాకీవున్న రూ. **84,85,017/-**(ఎనభై నాలుగు లక్షల ఎనభై అయిదు వేల పదిహేడు రూపాయలు మాత్రమే) మొత్తాన్ని రికవరి చేసేందుకు **''ఎక్కడ ఉన్నది అక్కడ'', ''ఏది ఉంటె అది''** మరియు **''అక్కడ ఉన్నదేదైనా''** ప్రాతిపదికన **31.07.2023**న (మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య) విక్రయించబడును.

సదరు స్థిరాస్తి వేలానికిరిజర్వు ధర రూ. **75,00,000/-** (డెబ్బై అయిదు లక్షల రూపాయలు మాత్రమే) మరియు ధరావతు సొమ్ము (ఇఎండి) రూ. **7,50,000/-** (ఏడు లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) అంటే రిజర్వు ధరలో 10%కి సమానం.

స్థిరాస్తి/స్థిరాస్తుల వివరాలు

కొంపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, దుండిగల్- గండిమైసమ్మ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్-500014, తెలంగాణలో సర్వే నం. 212/పార్ట్, 218/పార్ట్ మరియు 219/పార్ట్, రాయల్ ఆదిత్య పార్క్ ఫేజ్-2, ప్లాట్ నం. 118లో పార్ట్ (నైరుతి భాగం) లో ఉన్న ఇంటి నం. 10.

దీనికి హద్దులు ఇలా ఉన్నాయి-

ఉత్తరం :	ప్లాట్ నం. 9	దక్షిణం :	40 అడుగుల వెడల్పు రోడ్డు
తూర్పు :	ప్లాట్ నం. 5	పశ్చిమం :	40'' అడుగుల రోడ్డు

విక్రయం యొక్కసవివరమైన నియమ నిబంధనలకొరకు, దయచేసిసెక్యూర్డ్ క్రెడిటార్‌యొక్కవెబ్‌సైట్ www.indiabullshomeloans.comలో ఇవ్వబడిన లింకును చూడండి.
బిడ్డింగ్ కొరకు www.auctionfocus.in కి లాగ్ ఆన్ అవ్వండి.

తేదీ: 10.07.2023
స్థలం: హైదరాబాద్
ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున, అధీకృత అధికారి

జిల్లాల్లో టీచర్ల సర్దుబాటు!

- టీచర్లు ఎక్కువ ఉన్నచోట నుంచి తక్కువ ఉన్న పాఠశాలలకు సర్దుబాటు
- కొన్ని జిల్లాల్లో 100 నుంచి 150 మందికి స్థానచలనం
- విద్యార్థులుంటే టీచర్లు లేరు... టీచర్లు ఉన్నచోట విద్యార్థులు లేరు
- కొరతను అధిగమించేందుకు ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తున్న విద్యాశాఖ

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల కొరత వెంటాడుతోంది. కొన్ని పాఠశాలల్లో ఎక్కువ మంది టీచర్లు ఉంటే... మరికొన్ని పాఠశాలల్లో అసలు టీచర్లే లేరు. ఎక్కువ మంది టీచర్లు ఉన్న పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంటే... తక్కువ మంది టీచర్లు ఉన్నచోట విద్యార్థులసంఖ్య ఎక్కువగా ఉంది. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అంద కుండా పోతుండటంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపా ధ్యాయుల కొరతను అధిగమించేందుకు విద్యాశాఖ దృష్టిసారించింది. ఉపాధ్యాయుల కొరతతో బోధనపై ప్రభావం పడకుండా విద్యాశాఖ చర్యలు చేపట్టింది. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా ఉపాధ్యాయులు లేని స్కూళ్లకు తాత్కాలికంగా ఈ విద్యాసంవత్సరానికి టీచర్లను సర్దుబాటు చేస్తోంది. టీచర్లు అసలే లేని పాఠశాలలకు ఒక్కొక్కరు చొప్పున టీచర్లను, ఎక్కువ కొరత ఉన్న స్కూళ్లకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్లను సర్దుబాటు చేస్తున్నారు. ఇప్పటికే చాలా జిల్లాలో విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆయా జిల్లాల విద్యాధికారులు టీచర్లను సర్దుబాటు చేశారు. సంగారెడ్డి జిల్లాలో 138 మంది టీచర్లను ఇప్పటికే సర్దుబాటు చేయగా, మంచిర్యాల జిల్లాలో 136 మందిని చేశారు. అంతేకాకుండా మిగితా జిల్లాలోనూ ఇదే విధంగా సర్దుబాటు చేశారు. అయితే కొన్ని జిల్లాలో 50 మందిని చేస్తే, మరొకొన్ని జిల్లాలో 100 నుంచి 150 వరకు టీచర్లను వర్క్ అడ్జెస్ట్‌మెంట్ (సర్దుబాటు) పేరుతో పాఠశాలలకు బదిలీ చేస్తున్నారు.

చాలా వరకు ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత వేధిస్తుండటం, విద్యావాలంటీర్ల నియామక ప్రక్రియ నిలిచిపోవడం వల్ల రెండేళ్లుగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తూ విద్యాశాఖ సరిపెడుతోంది. మరోవైపు ఏళ్ల తరబడి ఖాళీలు భర్తీకాకపోవడం, ఉపాధ్యాయులను హేతుబద్దీకరణ చేయకపోవ డంతో పాఠశాలల్లో పెద్ద ఎత్తున ఖాళీలు ఏర్పడ్డాయి. గతేడాది కూడా ఇదే మాదిరిగా విద్యాశాఖ ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి ఉపాధ్యాయుల కొర తను కొంత మేరకు తీర్చింది. ఈక్రమంలోనే ఈవిద్యా సంవత్స రానికి కూడా వర్క్‌అడ్జెస్ట్‌మెంట్ పేరుతో విద్యార్థులు తక్కువగా ఉండి టీచర్లు ఎక్కువగా ఉన్న పాఠశాలల నుంచి... ఉపా ధ్యాయులు తక్కువగా ఉండి విద్యార్థులు ఎక్కువగా ఉన్న పాఠశాల లకు స్థాన చలనం చేస్తున్నారు. బయోసైన్స్, సోషల్, హిందీ, ఇంగ్లీష్, తెలుగు, మ్యాథ్స్ సబ్జెక్టుల్లో ఏదోక సబ్జెక్టు టీచర్ల కొరత దాదాపు ప్రతీ స్కూళ్లో ఉంది. ముఖ్యంగా పదో తరగతి ఫలితాలపై ప్రభావం చూపకుండా ఉండేందుకు ఈ సర్దుబాటు చేస్తున్నారు. సర్కారు స్కూళ్లలో విద్యా ర్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో కొన్ని చోట్ల ఒకరి నుంచి ఇద్దరు ఉపాధ్యాయులను సర్దుబాటు చేశారు. ఇంకా చేస్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఈ విధంగా జిల్లాల్లో సర్దుబాటు చేస్తున్నట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి.

టీచర్లను సర్దుబాటు చేయడం కాకుండా ఉపాధ్యాయ నియామక ప్రక్రియను చేపట్టి ఖాళీలను భర్తీ చేయాలని పలు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. 12 వేలకుపైగా పోస్టులను భర్తీ చేస్తామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించినట్లుగా వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు. గత ఆరు సంవత్సరాలుగా నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నామని తెలుపుతున్నారు. తాత్కాలికంగా టీచర్లను సర్దుబాటు చేయకుండా నియామక ప్రక్రియను చేపట్టి పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను శాశ్వతంగా తీర్చాలని విద్యార్థి సంఘాలు, అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

SAAKETA INVESTMENT SERVICES LIMITED

(CIN L74140TG1992PLC014483)
Regd Off: 3-4-616/1, 2nd Floor, Narayanaguda, Hyderabad-500029, Telangana
Email: saaketa2009@gmail.com
Website: www.saaketa.com Ph: 040-66775678

ప్రకటన

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క 47తో చదువుకొనే రెగ్యులేషన్ 29 ననుసరించి ఇందు మూలంగా తెలియజేయునది ఏమనగా 30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలను ఇతర విషయాలతో పాటు పరిశీలించుటకు మరియు ఆమోదించుటకు కంపెనీ డైరెక్టర్ల బోర్డు సమావేశం **సోమవారం 24వ రోజు జులై, 2023న** ఉ.11.30 గం.లకు కంపెనీ నమోదిత కార్యాలయం వద్ద జరుగనున్నది.

For Saaketa Investment Services Limited
Sd/-
(T. Naveena Chandra)
Managing Director
Din: 00052923

Date : 13.07.2023
Place : Hyderabad

తెలంగాణ ప్రభుత్వము
ఆదిబట్ల పురపాలక సంఘం : రంగారెడ్డి జిల్లా
కొటేషన్ ఇచ్చుటకు ఆసక్తి వ్యక్తీకరణకై (EOI) పత్రికా ప్రకటన
తేదీ:12-07-2023

ఆదిబట్ల పురపాలక సంఘం పరిధిలో మంచినీటి సరఫరా లేని కాలనీలలో పూర్తి స్థాయి మంచినీటి సరఫరా చేయుటకు గాను చేపట్టవలసిన పనులకు సంబంధించి అనుభవం గల ఏజెన్సీ నుండి డిపిఆర్ (Detailed Project Report) చేయించుట గురించి ఒక ఏజెన్సీని (EOI) ఆసక్తి వ్యక్తీకరణ ద్వారా ఎంగేజ్ చేసుకొనుటకు దరఖాస్తులు స్వీకరించబడును. దరఖాస్తుదారులు రూ.5000.00/- లకు Commissioner Adibatla Municipality పేరున Non Refundable డిడిని చెల్లించి దరఖాస్తు దారులు తమ కొటేషన్‌ను సీల్డు కవర్ రూపంలో సమర్పించుటకు ఆఖరి తేదీ: 18.07.2023న సా. 5.00 గం.లవరకు. పూర్తి సమాచారం కోసం కార్యాలయ సమయాలలో సంప్రదించగలరు ఫోన్ నెం. 9133898428.

సం/- కమిషనర్, ఆదిబట్ల మున్సిపాలిటీ.
Ro.No.4210-PP/CL/Advt/1/2023-24, Dt: 13.07.2023

PHYTO CHEM (INDIA) LIMITED
CIN : L2411TG1989PLC009500
Registered Office : Survey No. 628, Temple Street, Bonthapally - 502 313, Gummadidala Mandal, Sangareddy District, Telangana State.
Corporate Office : 8-3-229/23, First Floor, Thaherville, Yousufguda Checkpost, Hyderabad – 500 045, Telangana State. Telephone No's: 040-23557712 / 13.
Email: info@phytochemindia.com, Website: www.phytochemindia.com

34వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం) మరియు బుక్ క్లోజర్ యొక్క నోటీసు

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా:

ఎ. కంపెనీ సభ్యుల 34వ వార్షిక సర్వసభ్య సమావేశం కంపెనీ నమోదిత కార్యాలయం, సర్వే నెం.628, టెంపుల్ వీధి, బొంతపల్లి-502313, గుమ్మడిదల మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద సోమవారం 7వ రోజు ఆగస్టు, 2023న ఉ.11.30 గం.లకు జరుగును. ఇట్టి నోటీసును వాటాదారులకు వ్యక్తిగతంగా ఇదివరకే పంపడం జరిగింది.

బి. సభ్యులకు తదుపరి తెలియజేయునది ఏమనగా ఎజీఎం నోటీసు కంపెనీ వెబ్‌సైట్ అనగా www.phytochemindia.com పై కూడా లభించును. ఎజీఎం నోటీసు మరియు వార్షిక నివేదిక స్వీకరించని సభ్యులు, కంపెనీ యొక్క వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును లేదా కంపెనీ యొక్క కంపెనీ సెక్రటరీకి వ్రాత పూర్వకంగా వ్రాయడం ద్వారా దాని కాపీని పొందుట కొరకు అభ్యర్థించవచ్చును.

సి. కంపెనీల (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 10తో చదవబడే కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 91ను అనుసరించి, వార్షిక సర్వసభ్య సమావేశం నిమిత్తం 1 ఆగస్టు, 2023 నుండి 7 ఆగస్టు, 2023 వరకు (రెండు రోజులు సహా) కంపెనీ యొక్క సభ్యుల రిజిష్టరు మరియు వాటా బదిలీ పుస్తకములు మూసి ఉంచబడును.

డి. ఎజీఎం వద్ద నిర్వహించే వ్యాపారము కొరకు ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకొనుటకు తన వాటాదారులకు సౌకర్యములు కల్పించుటకు కంపెనీ సంతోషిస్తున్నది. ఇందుకు సంబంధించి, కంపెనీ వారు కంపెనీ యొక్క వాటాదారులకు ఇ-ఓటింగ్ సౌకర్యము కల్పించుటకు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (సిడిఎస్ఎల్) తో ఏర్పాట్లు చేసుకొన్నది. ఇ-ఓటింగ్ కాల వ్యవధి శుక్రవారం 4 ఆగస్టు, 2023న ఉ.9.00 గం.లకు ప్రారంభమయి ఆదివారం 6 ఆగస్టు, 2023న సా.5.00 గం.లకు ముగుస్తుంది. ఇట్టి కాల వ్యవధిలో, కటాఫ్ / రికార్డు తేదీ అనగా 31 జులై, 2023 నాటికి భౌతిక రూపంలోగాని డీమెటీరియలైజ్డ్ రూపంలో గాని వాటాలు కలిగిన కంపెనీ యొక్క వాటాదారులు ఎలక్ట్రానిక్ పద్ధతిద్వారా వారి ఓట్లను వేయవచ్చు.

ఇ. తదుపరి, భౌతిక రూపంలో వాటాలు కలిగిన వాటాదారుల విషయంలో భౌతిక రూపంలో (సెక్యూరిటీల యొక్క ట్రాన్స్‌మిషన్ లేదా ట్రాన్స్‌పొజిషన్ విషయంలో తప్ప) వాటాల బదిలీ కొరకు అభ్యర్థన డిసెంబరు 5, 2018 నుండి, ఇందుకు సంబంధించి సెబీ సర్క్యులర్ దృష్ట్యా కంపెనీ / ఆర్‌టిఎ ద్వారా ప్రాసెస్ చేయబడనందున వారి భౌతిక షేర్ హోల్డింగ్స్ డీమెటీరియలైజ్ కు కోరబడుతున్నారు.

For ఫైటో కెమ్ (ఇండియా) లిమిటెడ్
Sd/- వై.నాయుడమ్మ
మేనేజింగ్ డైరెక్టర్
DIN No: 00377721

ప్రదేశం : హైదరాబాద్
తేది : 13-07-2023

PHYTO CHEM (INDIA) LIMITED

CIN : L2411TG1989PLC009500
Registered Office : Survey No. 628, Temple Street, Bonthapally - 502 313, Gummadidala Mandal, Sangareddy District, Telangana State.
Corporate Office : 8-3-229/23, First Floor, Thaherville, Yousufguda Checkpost, Hyderabad – 500 045, Telangana State. Telephone No's: 040-23557712 / 13.
Email: info@phytochemindia.com, Website: www.phytochemindia.com

NOTICE OF 34th ANNUAL GENERAL MEETING (AGM) AND BOOK CLOSURE

Notice is hereby given that:

a. The 34th Annual General Meeting of the Members of the Company will be held on Monday the 07th day of August 2023 at 11:30 A.M. at the Registered Office of the Company at Survey No. 628, Temple Street, Bonthapally - 502 313, Gummadidala Mandal, Sangareddy District, Telangana State. The notice of the same has already been sent to the Shareholders individually.

b. Members are hereby further informed that the notice of AGM is also available on the website of the Company i.e., www.phytochemindia.com. Members, who do not receive the Notice of AGM and Annual Report, may download it from the Company's website or may request for a copy of the same by writing to Company Secretary of the Company.

c. Pursuant to Section 91 of the Companies Act, 2013 read with Rule 10 of the Companies (Management and Administration) Rules, 2014, the Register of Members and Share Transfer Books of the Company will remain closed from 01st August 2023 to 07th August 2023 (inclusive of both days) for the purpose of the Annual General Meeting.

d. The Company is pleased to provide to its shareholders the facility to exercise their right to vote by electronic means for the business to be transacted at the AGM. In this regard, the Company has entered into an arrangement with Central Depository Services Limited (CDSL) for facilitating e-voting to the Shareholders of the Company. The e-voting period commences from 9:00 A.M. on Friday 04th August 2023 and ends on Sunday 06th August 2023 by 5:00 P.M. During this period, Shareholders of the Company holding shares either in physical form or in dematerialised form, as on the cut-off/ record date i.e., 31st July 2023, may cast their votes electronically.

e. Further, in case of shareholders who are holding shares in physical form are requested to dematerialise their physical shareholdings since no request for transfer of shares in physical form (except in case of transmission or transposition of securities) can be processed by the Company/ RTA in view of SEBI Circular in this regard, w.e.f. December 5, 2018.

For **Phyto Chem (India) Limited**
Sd/- Y. Nayudamma
Managing Director
DIN No: 00377721

Place : Hyderabad
Date : 13-07-2023

BEFORE THE HON'BLE NATIONAL COMPANY LAW TRIBUNAL, HYDERABAD BENCH AT HYDERABAD

C.P (CAA) No.29/230/HDB/2023
Connected with
C.A(CAA) No.18/230/HDB/2023
In the matter of the Companies Act, 2013
And
In the matter of Mylan Laboratories Limited
("Demerged Company")
And
In the matter of Tianish Laboratories Private Limited
(formerly known as Mylan Drugs India Private Limited)
("Resulting Company")
And
Their respective Shareholders

Mylan Laboratories Limited
Having its registered office at Plot No. 564/A/22, Road No.92, Jubilee Hills, Hyderabad, Telangana – 500096, India.
Represented by its Authorised Signatory,
Mr.B Nagaraj Goud ... the First Petitioner Company/ Demerged Company

AND

Tianish Laboratories Private Limited
(formerly known as Mylan Drugs India Private Limited)
Having its registered office at Plot No. 564/A/22, Road No.92, Jubilee Hills, Hyderabad, Telangana – 500096, India.
Represented by its Director,
Mr. Rajeev Mukundan ... the Second Petitioner Company/ Resulting Company

NOTICE OF PETITION

A Joint Company Petition under Sections 230 to 232 of the Companies Act, 2013 and other applicable provisions of the Companies Act, 2013 for sanction of the Proposed Scheme of Arrangement between Mylan Laboratories Limited (1st Petitioner/Demerged Company) and Tianish Laboratories Private Limited (formerly known as Mylan Drugs India Private Limited) (2nd Petitioner/ Resulting Company) and their respective shareholders was presented by the Petitioner Company on 23.06.2023 and admitted on 05.07.2023 and the said petition is fixed for hearing before the Hon'ble National Company Law Tribunal, Hyderabad Bench at Hyderabad on 04.08.2023.

Any person desirous of supporting / opposing the said petition should send to the petitioner's advocate, notice of his/her intention, signed by him/her or his/her advocate, with his/her name and address, so as to reach the petitioner's advocate not later than two days before the date fixed for the hearing of the petition. Where he/she seeks to oppose the petition, the grounds of opposition or a copy of his/her affidavit shall be furnished with such notice. A copy of the petition will be furnished by the undersigned to any person requiring the same on payment of the prescribed charges for the same.

Sd/-
V.B.Raju
Counsel for Petitioners,
Address: No.106, Dhanunjaya Towers,
Road No.1, Banjara Hills, Hyderabad – 500 034.
Ph: 9849120947, Email: vsrajuco@rediffmail.com

Dated: 14.07.2023
Place : Hyderabad

Asset Reconstruction Company (India) Ltd.

10th Floor, The Ruby, 29 Senapati Bapat Marg, Dadar (West), Mumbai – 400 028 CIN: U6599MH2002PLC134884 www.arcil.co.in

POSSESSION NOTICE (For Immovable property) Rule 8 (1)

WHEREAS, the undersigned being the Authorized Officer of Asset Reconstruction Company (India) limited, acting in its capacity as Trustee of the Arcil- SBPS-001-III ("Arcil"). Pursuant to Assignment Agreements dated March 30, 2005, State Bank of India **("Assignor")** has assigned to Arcil, the financial assistance **("Secured Debt")** granted by them to M/s. D'ALASOFT Private Limited. having this at 11C, Road No.8, Film Nagar, jubilee Hills, Hyderabad **("Borrower")** together with all underlying security interest and their rights, title and interest in respect thereof ("Secured Assets") in the name of Smt. V. Padmalatha **("Mortgagor")**, in terms of Section 5 of the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act, 2002 ("Act"). Arcil has issued demand notice dated March 10, 2006 under Section 13(2) of the Act, read with Rule 3 of the Security Interest (Enforcement) Rules, 2002 (herein after referred to as **"said Rules")**, to the Borrower and Mortgagor, in respect of the Secured Assets securing the financial assistance granted to the Borrower and the Mortgagor by the Assignor, calling upon the Borrower, the Mortgagor and Guarantor, to repay the amount outstanding as mentioned in the said demand notice being **Rs 1,49,00,000/- (Rupees One Crore Forty-Nine Lakhs Only) as of March 31, 2005** together with further interest and other charges at documented rate till date of payment and/ or realisation together with incidental expense, cost, charges, etc., within 60 (sixty) days from the date of receipt of the said demand notice.

Upon failure of the Borrower to repay the said amount, notice is hereby given to the Borrower and the Mortgagor and the public in general that the undersigned has taken possession of the property described herein below in exercise of powers conferred on him under Sections 13(4) of the Act read with rules 8 and 9 of the said Rules **on this 12 th day of July, 2023.**

The Borrower and Mortgagor in particular and the public in general is hereby cautioned not to deal with the property (as mentioned below) and any dealings with properties will be subject to the charge of Arcil for an amount of **Rs 1,49,00,000/-(Rupees One Crore Forty-Nine Lakhs Only) as of March 31, 2005** together with further interest and other charges at documented rate till date of payment and/ or realization together with incidental expense, cost, charges, etc. The Borrower's attention is invited to provisions of Section 13(8) of the Act, in respect of the time available, to redeem the secured assets.

MORTGAGED IMMOVABLE PROPERTY

All that part and parcel of the land bearing Plot No. 216 in Survey Nos. 48 & 49 admeasuring 265 Sq.yds., or 221.6 Sq.mts., situated at Bandlaguda Jagir Village, Rajendra Nagar Mandal, District Ranga Reddy, Telangana, belonging to Smt. V. Padmalatha, W/o V.V. Sambasiva Rao and property is **Bounded by: North:** 30' wide road **East:** Plot No. 215 **South:** Plot No. 191 **West:** 30' wide

Place: Ranga Reddy **Sd/- Authorized Officer**
